# "నాకు చచ్చిపోవాలని లేదు"

కుమారి ఆలేటి నాగమణి

"నాకు చచ్చిపోవాలని"... శకుంతల మాట పూర్తికాకముందే మూర్తి ఉలిక్కిపడ్డాడు. తలెత్తి చూశాడు శకుంతలవైపు.

'లేదు'! అంది నిశ్చలంగా శకుంతల. ఆ రెండక్షరాలు మూర్తిని మరో సారి ఉలిక్కిపడేలా చేశాయి అర్థం కానట్టు శకుంతల మొహంలోకి చూసాడు.

శకుంతల అరచేతిలోని గడ్డిపువ్వును దీక్షగాచూస్తూ, కూర్చుంది. మూర్తి ఆ మౌనాన్ని భరించలేకపోయాడు.

"శకుంతలా! నీ అభిప్రాయం సూటిగా చెబితే బావుంటుంది. అసలు నిన్ను చచ్చిపొమ్మని ఎవరన్నారూ?" అన్నాడు.

అతని మాటలకు శకుంతల పెదవుల మీద చిన్న చిరునవ్వు విరిసింది. "నన్నెవ్వరు అనలేదు... ఒకవేళ అన్నా నేను వినను" అంది?

"మరి... నీ మాటలకర్థం?..."

"మీ మాటల కర్థం తెలిసాకా ఆ మాట అనకుండా ఎలా వుండగలను. ప్రేమకు మీరిచ్చేవిలువ నేనివ్వలేకంలేదని కాదు. నా అభిప్రాయం వింటే మీరలా అనుకోవడానికి అవకాశంవుంది. కాని... 'ప్రేమ' కు మీకంటే నేను ఎక్కువ విలువ యిచ్చి గౌరవించగలను. కాని... మీరిచ్చే నిర్వచనం, నేనివ్వలేను నా దృష్టిలో మీరు ప్రేమకు యిచ్చే నిర్వచనం... 'యిష్టాని'కి మారుపేరులా వుంటుంది.

"అంటే?"... మూర్తి మొహం ఎఱ్ఱబారిపోయింది. అసలే చిన్నగా వుండే కళ్ళను, రెప్పలతో చూస్తూ శకుంతలవైపు చూసాడు.

"'యిష్టం' మనిషిని స్వార్థపరుడిగా చేస్తుంది. మోసం చేయడానికి పురికొల్పి మోసగాడిగా మారుస్తుంది. కావాలనుకున్నదానికోసం అతడ్ని పశువులా మార్చడానికి గూడా వెనుతీయదు..." అంటూ ఆగి శకుంతల మూర్తివైపు చూసింది.

"ఊఁ... కానియ్..." అన్నాడు ఆసక్తిలా లేనట్టు చూస్తే శకుంతలకు నవ్వు వచ్చింది.

"కోరుకున్నది లభించనినాడు ప్రతీకారం, కక్ష, కసి. ద్వేషం పెంచుతుంది, మనిషిగా అతనికుండే విలువను పోగొడుతుంది. కాని...'ప్రేమ'అలా కాదు. ప్రేమ త్యాగాన్ని కోరుతుంది. కోరుకున్నది అందనపుడు ఉన్న అభిమానం పెరుగుతుంది ప్రేమ నిస్వార్థమైనప్పుడు, వంచనలేనప్పుడు ప్రేమ స్థానంలో ఆరాధన మిగులుతుంది.

"చాలా కష్టపడ్డావ్ చెప్పడానికి." అన్నాడు వ్యంగంగా మూర్తి.

"చాలా ఓర్పుగా విన్నారు" అంది చిరునవ్వుతో శకుంతల అసలే కోపంతో అవమానంతో ఉడికిపోతున్న మూర్తికి శకుంతల మాటలు, ఆపై ఆ చిరునవ్వు పుండు మీద కారం చల్లినట్టుగా అయ్యింది.

"ప్రేమ త్యాగాన్ని కోరుతుంది. నిజం...కాని కేవలం మాటల్లోనేనా లేక ఆచరణలో గూడానా?" అన్నాడు మూర్తి హేళన ధ్వనించే కంఠంలో అతని హేళనను అర్థంచేసుకున్న శకుంతలకు నవ్వు వచ్చినా ఆపుకుంది

"ఈ విషయం మీదగ్గర నేర్చుకుంటే బావుంటుందేమో" అంది శాంతంగా. దెబ్బతిన్నట్టుగా చూసాడు మూర్తి. శకుంతల మొహం చాలా ప్రశాంతంగా నిశ్చలంగా వుంది. మొహంలో ఎలాంటి భావం లేదు.

"సూటిగా సమాధానం చెబితే చాలా సంతోషిస్తాను శకుంతలా" అన్నాడు పిల్లైసంతవరకు కంఠంలో మృదుత్వం తెచ్చిపెట్టుకుంటూ.

నేను సూటిగా చెప్పేముందు, ఆ త్యాగం మీ ఆచరణలో చేసి చూపించగలరా చెప్పండి" అంది శకుంతల.

"ఊఁ... నా అభిప్రాయం విన్నాకూడా, ఆమాత్రం అర్థం చేసుకోలేనాననన్ను అడుగుతున్నావ్? ఏంయిన్ని మాటలు మాట్లాడగలవు. పెద్ద పెద్ద పదాలు వాడగలవు కాని, నేను చెప్పే చిన్నమాటల అర్థం నీకు తెలీదని నేను అనుకోవటం అవివేకం"... అన్నాడు కోపంగా మూర్తి.

[తరువాయి 16 వ పుట]

[6 వ పుట నుండి]

"అర్థంకా లేదనికాదు ఆ అర్థమైన విషయం గురించి ఆలోచేస్తుంటే అందులో మీరెంత అమాయకంగా ఆలోచించారో, మిమ్మల్ని మీరెంత బలహీనులుగా నిరూపించుకుంటున్నారో, మిమ్మల్ని మీరెంత పిరికివారిగా చిత్రించుకుంటున్నారో, ప్రేమకు త్యాగానికి మీరిచ్చే విలువ ఎంత అవివేకంగా వుందో ఆలోచిస్తుంటే ఓ పక్క జాలి వేస్తోంది మరో పక్క కాస్త కోపం వస్తోంది" అంది శకుంతల.

"ఇంతకీ నువ్వు అనేది"... మూర్తి మాట పూర్తికాలేదు. శకుంతల మధ్యలోనే అడ్డుకుంది.

"చూడండి! నా మాటలు మిమ్మల్ని బాధ పెడతాయనుకుంటా! అందుకు క్షమించాలి అభిప్రాయాలు దాచుకోవడం నాకిష్టముండదు. అంటే నా అభిప్రాయాలను ఎదుటి వాళ్ళమీద బలవంతంగా రుద్దడం నా అభిమతం కాదు; అలా చేయడం నా కసహ్యం కూడా. పోతే నా అభిప్రాయాలను చెప్పడం తప్పు కాదనుకుంటా!"

"సినిమాలు, వాటిల్లో జరిగే ప్రేమ కథలు, ప్రేక్షకుల తృప్తికోసమో, ట్రాజెడీని భరించలేని ఈ తెలుగువారి బలహీనతను అర్థంచేసుకనో, ముగింపు సుఖాంతంగా వుండేలా తీస్తారు. నిర్మాతలు అలాంటి సినిమాలె డబ్బుబాగా చేసుకుంటాయ్ లేదా దాదాపు కథల్లో కూడా అంతే— వాటినె చాలా మంది చదువుతారు."

"కాని సినిమా ఏనాడూ జీవితం కాదు బహుశా జీవితంకథ కావచ్చు సినిమాలో ప్రేమఫలించని, లేక పెళ్ళి చేసుకోలేని హీరో,హీరోయిన్‌లు 'త్యాగం' అంటూ ఆత్మహత్యలు చేసుకోవడం, లేదా ఒంటరిగా మిగిలిపోవడం, అదే తాము ప్రేమించినందుకు, తమ పవిత్ర ప్రేమకు నిదర్శనంఅంటూ చాటడం, నిత్యజీవితంలో సాధ్యపడదు అదిసాధ్యపడినా, పవిత్ర ప్రేమకు నిదర్శనం మాత్రంకాదు సాధ్యపడినా కాపుండదు. అది పవిత్రప్రేమ!!

"అవును శకుంతలా! అదే పవిత్రం కాదూ? "మూర్తి చాలా అమాయకంగా అడిగాడు అతని అమాయకత్వం చూస్తుంటే శకుంతలకు జాలి వేసింది

"కాదు! అది వొట్టిపిరికితనం. జీవితాన్ని చూసి భయపడ్డం భీరువులక్షణం" అంది మెల్లగా

"ప్రేమ త్యాగాన్ని కోరుతుందని ఒప్పుకున్నావుకదా... మరి నీ మాటలకు అర్థంఏమిటి?" అన్నాడు హేళనగా ఈసారి అతని హేళనను సహించలేకపోయింది. అంతేకాదు, అతని మాటల్లో కదిలిన, అమాయకత్వమేగా, అవివేకమో కాని, భరించె ఓపిక శకుంతలకు లేకపోయింది. చురుకుగా తలెత్తి అతని మొహంలోకి చూసింది.

"అవును ప్రేమ త్యాగాన్ని కోరుతుంది కాని...కాని... పిరికితనాన్ని కాదు. త్యాగం అంటే భావదంకాదు. జీవితం విలువ తెలియక అవివేకంగా ప్రవర్తించడం కాదు. ఆత్మహత్య చేసుకోవడం ప్రేమకు నిదర్శనంకాదు పిరికితనాన్ని రుజువుపరచుకోవడంతప్ప అది త్యాగం కాదు అది త్యాగం అను కొని మనసు మభ్యపెట్టుకోవడం తప్ప లంపంచవ." శకుంతల మాటల్లో ఘట్టితనం, దృఢత్వం కన్పించాయి.

"మీకు నిజంగా... నేనంటే ప్రేమె వుంటే, ఆ ప్రేమమీదనె ఆ త్యాగాన్ని మాత్రం కోరదు. అలాకోరితే అది ప్రేమకాదు. ప్రేమ పిరికితనాన్ని భరించలేదు అంది.

"కాదు...కాదు శకుంతల! నన్ను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు. నా మాటలు విని పిరికివాడిగా నన్ను కించపరచవద్దు. నువ్వంటే నాకు ఎంత యిష్టమో..."

"అవును నేనంటే మీకు ఇష్టం ప్రేమలేదు. ఆ విషయం నాకు బాగా తెలుసు."

"కాదు... కాదు శకుంతల నాకు నీలా మాట్లాడ్డ చేతకాదు; నాకు ఇష్టమేకాదు నువ్వంటే... నన్ను అర్థం చేసుకో శకుంతలా..."

"అర్థం చేసుకోవడానికి ఏ ముంది?" నిర్లిప్తంగా అంది శకుంతల

"ఏంలేదూ?" బిత్తరపోతూ అడిగాడు మూర్తి.

"లేదు" అంటూ చిన్నగా నవ్వేసింది శకుంతల.

"చూడండి! మీ మనసు ఒక్కోసారి పసిపిల్లవాడికంటే కూడా అమాయకంగా మారిపోతుంది. ఆవేశంలో మీరేం మాట్లాడతారో మీకే తెలియదు కోపంతో పసివాళ్ళు విసిరేసిన అద్దం,

కోపంపోయాకా తిరిగి అతుక్కోవడం అసాధ్యం అలాగే ఒక మనిషి అని మనసు, దానికి ఆలోచనలు విలువుంటాయని గౌరవి చాలి మీకు చాలా ఆలస్యంగా తెలిసింది. నేనంటే కేవలం ఇష్టమేకాదు ప్రేమవుంది, విలువయిచ్చె వ్యక్తిని నేను గౌరవిస్తాను అయితే మిమ్మల్ని అగౌరవిస్తానని కాదు, అయితే 'త్యాగం' అంటూ మీరు మాట్లాడే మాటలకు అర్థం మార్చుకోండి, ఆత్మహత్య పిరికివాళ్ళుగా ముద్రవేసి లోకంలో నిలువుతుంది తప్ప 'త్యాగం' అని అనదు ఒక అడ

బానిగా మిమ్మల్ని కోరుకుంటున్నాను- నురే అమ్మాయి జీవితంలో ప్రేమ పేరిట ప్రవేశించి, పిరికిగా పారిపోకండి ఆత్మహత్యఅంటూ అమాయకంగా ఆలోచించి మిమ్మల్ని మీరు బలహీను లుగా కించపరచుకోకండి ఎందుకంటే మీ బలహీనతలను ఎన్నిభరించినా, మీ పిరికితనాన్ని మాత్రం ఏ ఆడది భరించదు. క్షమించదు"

"నాకు జీవితంఅంటే భయంలేదు ఎంతబాధవున్నా ఓర్పుతో భరిస్తూ బ్రతగ్గల ధైర్యంవుంది భయపడిపోయె బలహీనత లేదు అందుకే... మీలా నాకు... మీకుదూరమైనా చచ్చిపోవా లని మాత్రం లేదు" అంటూ అంత వరకు అరచేతిలోని గడ్డిపువ్వును నోటితో ఊదేసి లేచి నిలబడింది శకుంతల.

అంతే— శకుంతల వెళ్ళిపోయింది. మూర్తి జీవితంలోనుండి చాలాదూరంగా వెళ్ళిపోయింది. అన్నాడు చెప్పడం ముగించి రామం.

"మరి... మూర్తి ఏమయ్యాడు? శకుంతల?" అంటూ ఆత్రుతగా అడిగాడు సూర్యం.

"మూర్తి అన్నట్టు ఆత్మహత్యచేసుకోలేదు ఆవేశం అలా అనిపించినా, అలా చేయలేయలేదు. హాలుగు కాపురం చేసుకుంటున్నాడు. యిక శకుంతల, ఏమైందో మూర్తికి తెలియదు కాని... ఆమె అన్న ఆ చివరమాట అతని చెవుల్లో ఇప్పటికి మారు మ్రోగుతూ వుంటాయి. అందరు శకుంతల యింకా బ్రతికేవు దనుకుంటాడు" అన్నాడు రామం ఆనాడు శకుంతల అన్నమాట చెవుల్లో గింగుర్లెత్తుతూ వుంటే స్నేహితుడి మొహంలోకి చూడ లేక కుర్చీవెనక్కి వాలిపోయి కళ్ళు మూసుకున్నాడు రామూర్తి కళ్ళ

ఒక్కసారి శకుంతల, అమాటే అంటూ నిలబడి చిన్నగా నవ్వుతోంది. ★

---

## NOTICE

### BEFORE THE SUBORDINATE JUDGE AT NALGONDA

O. S. 32 of 1971

Between:

A P- Wakf Board ... Plaintiff

Poshaiah ... Defendant

Suit for Possession & Mesue Profits.

To

Poshiah S/o Ammaiah aged 60 years agriculturist R/o Waligonda Village, Ramannapet Taluk, District Nalgonda

Please take notice that the above suit is posted for your appearance on 22-1-1972. Should you fail to appear on the said date you will be set exparte and the case proceed with.

By order of the Court

Prem Kumar Sahgal
Advocate for Plaintiff

---

## NOTICE

### IN THE COURT OF THE ADDL. CHIEF JUDGE, CITY SMALL CAUSES COURT HYDERABAD

S. C. No 628 of 1971

Between:

1. Pt. Dhannulal Yadav.
2. Rajina Devi.

Plaintiffs

And

G. S. Narsimloo Respondent

To

Shri G. S Narsimloo,
H.No. 17-22, Trimulgiri Village, Secunderabad Cantt A P

Please take notice that the Plaintiffs have filed a suit against you for recovery of Rs 500/- and the same is posted to 25- 2 -72 for your appearance and if you fail to appear on the said date, the suit will be decided in your absence.

By order of the Court

B, Muthyalu
Advocate

నెర్వాటాన్

ఆయుర్వేద రసాయన యోగము.

బలమును, రక్తవృద్ధిని కలిగించును జీర్ణశక్తిని పెంపొందించును.

220 మి.లి. సీసా రు. 6-75

ఆయుర్వేదములో రక్తపోటు గుండెదడ, ధాతునష్టము మొదలగు వాటికి మంచి ఔషధములు గలవు. వివరములు తెలిపినవారికి సలహాలు ఇవ్వగలము.

ఇండియన్ మెడిసన్ హౌస్.
విజయవాడ-2